నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

సోమవారం 2 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 2, 2023 | SIDDIPET | పేజీలు PAGES : 12




భూంపల్లిలో డబుల్ బెడ్‌రూం ఇల్లు లబ్ధిదారుకు స్వీట్లు తినిపిస్తున్న మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

# పైసా ఖర్చులేకుండా పేదలకు ఇండ్లు

## సీఎం కేసీఆర్‌తోనే అన్నివర్గాలకు న్యాయం

- పేదల సంక్షేమమే ధ్యేయం
- ముఖ్యమంత్రి కృషితో జీవనదిగా కూడవెల్లి వాగు
- మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి
- భూంపల్లిలో 165 డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ప్రారంభం
- పేదలకు ఇండ్ల పట్టాలు అందజేత
- మోతె గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం
- ఆనందం వ్యక్తం చేస్తున్న బడుగుజీవులు

మధ్య పేజీల్లో..

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. అక్బర్‌పేట-భూంపల్లి మండలం భూంపల్లిలో ఆదివారం 165 డబుల్ బెడ్‌రూం ఇండ్లను ప్రారంభించి మోతె గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనని కొనియాడారు. పైసా ఖర్చులేకుండా పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించి ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజల గుండెల్లో కేసీఆర్ గూడు కట్టుకున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం పల్లెలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నదని చెప్పారు. రాష్ట్రంలోప్రాజెక్టులు నిర్మించి రైతులను రాజులుగా చేస్తున్నామన్నారు. ఏండ్ల నాటి నుంచి నీరు లేక వెలవెలబోయిన కూడవెల్లి వాగు ముఖ్యమంత్రి కృషితో జీవనదిని తలపిస్తున్నదన్నారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యే రఘునందన్‌రావు ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి మోసం చేశారన్నారు. ప్రజల బాధలు తెలిసిన వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్షాల మాటలు నమ్మిమోసపోవద్దని, ప్రజల మనిషి సీఎం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. – మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), అక్టోబర్ 1



మిరుదొడ్డి: భూంపల్లిలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు అందజేస్తున్న మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి



ఎన్సాన్‌పల్లి శివారులో మెడికల్ దవాఖాన పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

8

# వెయ్యి పడకల దవాఖాన సిద్ధం చేయాలి

- కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్
- క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్
- ఎన్సాన్‌పల్లి శివారులో సిద్ధమవుతున్న ప్రభుత్వ దవాఖాన

28 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణం

# దివ్యాంగులకు భరోసా

## సీఎం కేసీఆర్ కృషితో ప్రతినెలా రూ.4,016 పింఛన్

- కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అత్తెసరు పింఛన్లు
- గ్రామాల్లోకి వచ్చే ప్రతిపక్షాల లీడర్లను నిలదీయాలి
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్
- దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి
- హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్
- దివ్యాంగులను ఆదుకుంటున్న సీఎం కేసీఆర్‌ను ఆశీర్వదించాలి
- రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి
- పోతారం(ఎస్) గ్రామ శివారులో దివ్యాంగుల నియోజకవర్గ స్థాయి సమ్మేళనం
- పెద్దఎత్తున హాజరైన దివ్యాంగులు

8

సమైక్యపాలనలో నిరాదరణకు గురైన దివ్యాంగులకు సీఎం కేసీఆర్ భరోసా కల్పించారని ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. హుస్నాబాద్ మండలం పోతారం(ఎస్) గ్రామ శివారులోని శుభం గార్డెన్స్‌లో ఆదివారం జరిగిన నియోజకవర్గస్థాయి దివ్యాంగుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా నెలకు రూ.4.016 పింఛన్ ఇస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దివ్యాంగులకు అత్తెసరు పింఛన్ ఇస్తున్నారని గుర్తుచేశారు. సీఎం కేసీఆర్, బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ మాట్లాడుతూ అర్హులైన దివ్యాంగులు అందరికీ పింఛన్ ఇప్పిస్తామన్నారు.

– హుస్నాబాద్, అక్టోబర్ 1



సమ్మేళనంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్

# దేశానికే ఆదర్శం గజ్వేల్

## పదేండ్లలో గజ్వేల్‌ను సీఎం కేసీఆర్ తీర్చిదిద్దారు

- రేపు గజ్వేల్ నియోజకవర్గంలో అభివృద్ధి జాతర
- రూ.530 కోట్ల పనులను ప్రారంభించనున్న మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- 6వ తేదీలోగా అన్ని గ్రామాల్లో మరో రూ. 450కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం
- విలేకరుల సమావేశంలో ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

3



గజ్వేల్‌లో మీడియాతో మాట్లాడుతున్న ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి